## సంక్రాంతి కథల పోటీలో రు. 116/- కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

*"ఒరే ఎర్రన్నా! బయపడకు- దొంలు మనల పసురాలజేత్తె సంఘం మల్ల మనుషుల జేత్తుంది"*

కాంతమ్మ ఇంటిముందటి సిమెంటు గద్దెమీద కూర్చున్నది. ఖర్మగాలి ఆ దారంట ఎవరూ రాలేదు కాంతమ్మగారికి యమచిరాకుగా వుంది. ఎవరిని తిట్టక నోరు తీపునం బెడుతోంది. తసికొద్ది నోట్లోని భాగం వక్కలు నమిలేసింది....లోపలికి ఓమారుచూసి కోడలును కేకలేసింది.

ఎటూ పాలుపోక "ఏడసచ్చిందో! కూడసెడా! కుమ్మనేడా! ఊళ్ళమీదబడి జన్నె కిడిచినట్టు (దేవుని పేరుమీద విడిచినట్టు) తిర్గటం- వానింట్ల పీనెగ్గల్ల మా నాయిన నా గొంతుకోసిండు. తిరిగేకాలు ఆగదట. తిరుగుబోతు కిచ్చిండు. అయిపాయె...గిప్పుడు నా అవుసర మేమున్నది?" కాసేపు భర్తను తిట్టిపోసింది.

పొద్దు కుంకింది. దూరంగా కనిపించే గుట్టబోరుమీద పశువుల మంద కనిపించింది. మసకమసగ్గా గుడ్డల్లేని పిల్లలు పెండేరుతున్నారు....చింత చెట్లమీద గొర్రెంకలు రొద పెడుతున్నాయి....ఊరిబయట వాగొడ్డుకు గొర్ల మందలో గొర్రెలు అరుస్తున్నాయి. ఇంటి వెనుక భాగంలోని తాడిచెట్లలో గాలి కదులుతోంది.

ఆ దారంట పశువులు రావడం చూసి కాంతమ్మ ముఖం వికసించింది. మొకట మెడలోని బొనుగుల, గంటల నూపుతూ తమ లేగల కోసం తెగ అరుస్తూ, ఉమ్మ రేపుతూ గొడ్లమంద వచ్చింది. కర్ర భుజం మీద పెట్టుకొని జుట్టుపోస గాలికి చిత్రంగా నాట్యం చేస్తుండగా ఆనెకాళ్ళు ఎగరేస్తూ గొడ్ల బానయ్య వచ్చిండు

"ఏందిరా బానిగ జుట్టిరబోసుకొని తిర్గుతన్నవ్- మీ ఆగి నీళ్ళు బోసుకున్నాదిరా," కాంతమ్మ.

"డిర్రో నిన్ దొంగల్ బొడువ మర్రు మర్రు మంటుంటే." కాంతమ్మ మాటను ఖాతరు చేయకుండా బానయ్య.

"నీ పెండ్లాం ముండమొయ్య - నేనేం అడుగత్తన్నరా!"

"హిఁ.... హిఁ.... నాకేం దెలుత్తది దొర్సానీ." కందు పండ్లెల్లబెట్టి నవ్వెండు.

"ఆరి లం...కొడక-నవ్వుత నవ్వుతనే కడుపుజేసినవ్...." అన్నది కాంతమ్మ.

"గొడ్లుబోతన్నయ్ బాంచెన్...." కాళ్ళు ఎగరేసుకుంటూ బానయ్య గొడ్ల వెంట వెళ్ళిపోయాడు.

దొరికిన ఆ వొక్క అవకాశం అట్లా జారిపోయినందుకు విచారపడుతుండగా—షావుకారి బర్లగొట్టుకొని ఓ మాదిగవాళ్ళ పిల్ల వచ్చింది.

"అవునేపోరీ! రాయేశ్వరేనా నీపేరు—ఎప్పుడు సమర్తాత్తవే?" కాంతమ్మ.

"ఏందిదొర్సాని గట్లంటవు-నాకే తిక్క రేగిందంటే ...." పిల్ల.

"ఓసోసి మాలముండ- ఏం జేత్తవే?"

"మాలముండ గీలముండంటే" పిల్ల గుర్రుగా చూసి బర్లవెంట పరుగెత్తింది.


"ఓసి లం.... ఎంత కావురమే? ఎవరన్నా విన్నారేమోనని చుట్టూ చూసింది.

ఆఖర్నన ఎర్రయ్య వంతు వచ్చింది. మేక తాడు చేతిలో బట్టుకొని పేనిన జనుపతాళ్ళు చంకనేసుకొని, చిన్న గొడ్డలి చిప్ప భుజాలమీద పెట్టుకునిఆగాగి ముందు నడుస్తున్న బర్రెను అదిలిస్తూ ఆగకుండా పరుగులు పెడుతున్న మేకతో సతమతమౌతూ ఎర్రయ్య వస్తున్నాడు. అప్పటికి చీకటి తొంగి చూస్తోంది.

"ఎవలూ! శాయికొడుకు ఎర్రడేనా! వారీ పెండ్లెప్పుడు సేసుకుంటవ్‌రా! బర్రెతోనేనా బతుకు భార్యను దెచ్చుకునేదున్నదా?" కాంతమ్మ.

"నాకెవలిత్తరు దొర్సాని పిల్లను?" ఎర్రయ్య.

"బొగని బర్రేందిరో ఆగాగి నడుత్తంది?"



### పరిచయం

రగుల్కొంటున్న రైతాంగ పోరాటం నన్ను రచయిత చేసింది. 'సృజన' పత్రిక తీర్చి దిద్దింది.

పొలాలల్లో, కొండకోనల్లో, గనుల్లో, కార్ఖానాలల్లో రాత్రింబవళ్ళు రెక్కలు ముక్కలు చేసుకుంటూ—సర్వ సంపదలు సృష్టించి ఆ సంపదలమీద హక్కు మాత్రం అన్యులచేత దోచుకోబడగా—ఈ దోపిడి ఇంక సాగనీయొద్దని పిడికిళ్ళ గాయాలతో పోరాడే శ్రామిక జనం కోసం సాహిత్యం కావాలని, రావాలని నా ఆకాంక్ష.

ఈ జనం కోసం రాసిన గోర్కీ, లూసన్, ప్రేమ్‌చంద్, కొడవటిగంటి కుటుంబరావు రచనలు, ఇంకా కాళీపట్నం రామారావు, రాచకొండ, ముప్పాళ నర్సింగరావు, ఉక్కు, వెంకన్న, కార్మిక లాంటివారి రచనలు—గద్దర్ గానం, భూపాల్, శివసాగర్, వీరయ్య, వంగపండు పాటలు.... వరవరరావు, శివుడు, ఎ. ఎస్. అజ్ఞాత సూరీని కవిత్వం ఇష్టం.

40 దాకా కథలు, "కొలిమంటుకున్నది" నవల ప్రచురించబడినవి. "ఆడది అగ్నికణమైతే" "అరుణ తారలో" సీరియల్‌గా వస్తోంది. కొన్ని కథలు, "ఊరేగింపు, అగ్నిగుండం, ఊరు" నవలలు ప్రచురణ కావాల్సి ఉన్నవి.

విరసం కార్యవర్గ సభ్యుణ్ణి. మంచిర్యాల సిమెంటు కంపెనీలో ఉద్యోగం.

—అల్లం రాజయ్య

# పసువులు

అల్లం రాజయ్య



"తీగెలు సాగుతన్నయి దొర్వాని రేపో మాపో ఈ టటున్నది."

కరంటు బుగ్గలు వెలిగినయ్.... కాంతమ్మ కళ్ళు బైర్లు కమ్మినయ్.... బర్రె కడవంత పొదుగుతోని–గుమ్మంత పొట్టతోని నున్నగా, నల్లగా, జల్లి తోక కాంతమ్మ కళ్ళకు బర్రె పర్వతంలాగా కనిపించింది. "సంకల బిడ్డను బెట్టుకొని ఊరంత దిర్గినట్టు కానకపోతినే...." అనుకున్నది.

"వోరీ ఎర్రోడా! బర్రెను అమ్మ రాదుర....కొట్టముపొంటి పెండ్లాము తచి."

"వావ్వో ! నీ బాంచెన్, మా అవ్వ నమ్మ మనలేదు"

"నువ్వు గట్లనే మురుసుకుంటుండు మురిగిపోతవ్."

'నీ బాంచెన్ ... గ మాట లనకుండి.' ఎర్రయ్య భయంభయంగా అని మేకను లాక్కుంటూ వెళ్ళిపోయాడు వాకిట్లోకే తల్లి యెదురొచ్చింది. ఎర్రయ్య తల్లికీమాట చెప్పిండు.

"దానింట్ల పీన్గెల్ల అది సూడనే సూసిందా! జిట్టికండ్లముండ బట్టకండ్ల ముండా అని కాసేపు తిట్టి ఎండు మిరప

మ్యాజిక్ బుక్ : అను మహా గారడీజాల రహస్యం. తంత్ర విద్యలు ఆశ్చర్య పడగల ఎన్నో ట్రిక్కులు వివరించబడినది నేర్చుకొనవచ్చును? పోస్టు ఖర్చుతో రు. 5-50. కుట్టుపని స్వబోధిని : రకరకాల దుస్తులు స్వయంగా కత్తిరించి కుట్టు నేర్చుకొనవచ్చును. చిత్రపటములతో పోస్టు ఖర్చులతో రు. 7-50. వర్తక రహస్యములు : పెన్ను. సిరా దినుసులు, అగరవత్తులు, పళ్ళపొడి, హేరాయిలు, అత్తరు చేయు రహస్యాలు వున్నాయి. పోస్టు ఖర్చుతో రు. 8-00. కొక్కోకము : (బొమ్మలతో) రు. 5-50.

SRI DEVI BOOK DEPOT (J)
No-12. Saravana Mudali Street,
Madras-1

# శుభవార్త

డాక్టర్లకు సాధ్యముకాక వదిలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి, క్యాన్సరు సంతానంలేని వారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్సవలన సంపూర్ణ ఫలితము పొందగలరు. ఈ చికిత్స వలన దేహములోని అన్నివ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 4-00లు యం.ఓ. పంప వలయును.

మేనేజర్,
శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు P.O.,
విశాఖపట్టణము-17.

కాయలు, జీడిగింజలు బర్రె మీదినుంచి తిప్పి పొయ్యిలేసింది.

కాంతమ్మకు ఆ రాత్రి యెంతకూ నిదురబట్టలేదు. ఇంట్లో అందరు నిద్రపోతున్నా కాంతమ్మగారు ప్రహరీగోడ లోపల పచార్లు చేస్తూనే వున్నారు. ఆమెకు బర్రె యీనినట్లు, నురుగులు కక్కే పాలు సర్వేడు పాలేరు తెచ్చి ముందు బెట్టినట్లు భ్రమ. పాలు ఆఖరు బొట్టుదాకా పిండి, పాలేర్లు సరిగా మేత చూడక బొక్కలు తేలిన తమబర్లకు, ఎర్రయ్య బర్రెను పోల్చుకున్నది.

పాలనుంచి నెయ్యిదాకా, నెయ్యి నుంచి నేతి బూరెల (అప్పడాలు)దాకా ఎడతెరిపి లేని ఆలోచనలు. "ఏడ సచ్చిండో ఇంకా రాడేంది?" భర్త మీద విసుక్కొని కూడా ఎదురు చూసింది.

కాంతమ్మగారిది భారీ కాయం. దానికి తోడు మంది విషయాల మీద, మంచిచెడ్డల మీద గొణగడానికే ఆమెకు సమయం సరిపోదు. కాంతమ్మగారి భర్త రాంచంద్రం ఆ ఊరి సర్పంచ్. సర్పంచ్ గారికి కాంతమ్మగారి చింతకన్నా మిగతా చింతలే ఎక్కువ. పైగా అంత సర్పంచ్ ను "మొగడాట మొగడు— ముదినట్టపు మొగడు." అనేయగలదు. నిజానికి రాంచంద్రం భార్య మంచి చెడ్డలు కనుక్కోవాల్సిన సమయంలో మాంచి నిషాలో ఉంటారు. కాంతమ్మగారు గుర్రుపెడుతూ ఉంటారు. అందుకే కాంతమ్మకు కసి— రాంచంద్రంకు నిషా అలవాటయిపోయాయి.

నడిఝాము తిరిగి పోయినంక రాంచంద్రం పూట్ గా తాగి వచ్చిండు.... ఒంటి గుడ్డలు మార్చుకోకుండానే మంచంలో పడిపోయాడు.

కాంతమ్మకుకోపంబుసబుస పొంగింది. ఎట్లాగో అనిచిపెట్టుకొని ఏ ఉపోద్ఘాతం లేకుండా "నిన్నే మన బర్లు పాలిత్తలేవు. మనకో బర్రె గావాలె" అన్నది.

"అద్దుమరాత్రి అంకమ్మ శివాలతీర్గ బర్రేందే! బ్రాందన్నా కాదు" రాంచంద్రం కులాసాగా నవ్విండు.

"నీ మొకముతుకా! తెలుస్తనే వున్నది. శాయి ముండ దగ్గర రేపో, మాపో ఈనే బర్రున్నది. రేపొద్దున మాట్లాడు" అర్డరేసింది.

"సరే! సరే! ఇట్లారా!" అన్నాడు రాంచంద్రం ఏ మూడ్ లోనో వుండి.

"పాలు సంబుడం! నీ పోకు ముండ! ఓ మంచి మాటలేదు. మన్నులేదు. నేనేమన్న బర్రెనా:" కాంతమ్మ దబాలున తలుపేసి ఇంకో గదిలోకి వెళ్ళిపోయింది.

రాంచంద్రంకు ఆడకలలో స్త్రీ-కాంతమ్మకు బర్రె కలలొచ్చాయి ఆ రాత్రంతా.

తెల్లారి కోళ్ళు గూయకముందే లేచింది కాంతమ్మ. పాలేర్లకోసం ఎదురుచూస్తూ సిమెంటు గద్దెమీదనే కాపలా కూర్చున్నది. కాని ఆమె ధ్యాస ఇవాళ్ళ వచ్చిపోయే వాళ్ళమీద లేదు. ఎర్రయ్య బర్రెమీదనే వున్నది. ఎర్రయ్య రాలేదు. బర్రె రాలేదు. బర్రె ఈనిన కబురు మోసుకొని పాలసర్వ బట్టుకొని నారిగాడచ్చిండు

"నీ తాడుదెంప పొద్దు బారెడెక్కినంకనారా పాలుదెచ్చేది-నీ పెండ్లాం పొద్గాల లేవనియ్యలేదారా?"

"కాదు దొర్సాని ఎర్రోని బర్రె ఈనంగనె దుడ్డెనిగ్గెటందుకు బోయిన" కాంతమ్మ చల్లబడి "పెయ్య దుడ్డెను బెట్టిందా! పోతు దుడ్డెను బెట్టిందిరా!"

"దుడ్డె కగ్గిదల్ల నేతెడున్నది దొర్సాని. కూసంతయితే అసలు పానానికే మువ్వచ్చు."

"ఇంతకూ ఏం దుడ్డెరా?"

"పెయ్య దుడ్డే దొర్సాని."

"అమ్మయ్య" అనుకున్నది కాంతమ్మ నారిగాడు లోపలికి వెళ్ళిపోయాడు.

"మా యిల్లు మే మునిగి ముతమాయమైపోతివేందిరా! నారిగా ఇగరా" కాంతమ్మ గావుకేక బెట్టింది.

పాలు ఇంట్లో ఇచ్చేసి నారిగాడొచ్చిండు. ఇగో శాయి ముండను రమ్మనపో...."

"నారిగాడురికిండు. శాయమ్మ రానేలేదు. కాంతమ్మ ఛాయ ముట్టకుండా ఇంట్లోకొచ్చి కుర్చీ మీద కూర్చుండి శాయమ్మ కోసం ఎదురు చూస్తోంది.

దాదాపు ఎనిమిది గంటల వరకు చిరాకుగా నెత్తి గోక్కుంటూ శాయమ్మ వచ్చింది నల్లగా, ఎముకలుదేలి, కంపలాటి నెత్తి చిరిగిన గుడ్డపేగులు కట్టుకొన్న శాయమ్మను కాంతమ్మ ఎగాదిగా చూసింది.

"శాయిముండ- ఓ పీరెపేగన్న కొనుక్కుంటేందే!"

"కొత్త (డబ్బు)లేడియి దొర్సాని! గుంటెడు జాగలేకపాయె. ఎర్రన్నికయికిలి (కూలి) జెయ్యమంటె చెయ్యడాయె"

"అదెనే పాలమ్ముతలేవా!"

"గిప్పుడే ఈనిందిగాదు బాంచెన్."

"ఎన్ని పాలిత్తదే?"

'ముండకు కన్ను బడనే పడ్డది బర్రె ఎండుకపోద్దో ఏమో' మనసులో అనుకొని "ఎన్నేడియి బాంచెన్?"

"సరెసరె! దానుకో! ఔనే మా గొడ్డ కొట్టాంగెతీర నీ కొడుకును జన్నెకపోవ

నావే! పెండ్లి పెటాకులు సేత్తలేవు."

"మా యిద్దరికే సాల్తలేదు. మరింక పెండ్లేడ బాంచెన్."

"అవ్వ! గదేం చోద్యమే! కావలిత్తె నేం చెప్పుత దొరకు— నూరో ఇన్నూరో కొంటబోయి పిడికెడు తలువాలెయ్య రాదూ!"

శాయమ్మ నెత్తి గోక్కున్నది.

"పోనీ బర్రె నమ్మరాదే...." కాంతమ్మ మాట పూర్తికాకముందే శాయమ్మ గయ్యిన లేచింది. "సాలుసెప్పు ధరమరాజా అంటె దుడ్డెబర్రె నాదేనన్నడట- సాలు సాలమ్మో మీ దగ్గెర భాగ్గెముంటె సందుగుల బెట్టుకోండ్లి. ఇప్పుడు గాంకన్నవ్." ఊరంత నోరుచేసుకొని తిట్టుకుంటూ శాయమ్మ వెళ్ళిపోయింది.

"ఆ గడబిడకు అప్పుడే లేచిన రాంచంద్రం బయటకొచ్చిండు. "అర్జెంటుగ ఏందే లొల్లి." అన్నాడు.

"నాబొంద లొల్లి- సెయ్యాయి సేతులు- కుడువదినోరు- దిక్కుమల్లె పేగులాల— యెందు కొర్రుతరు అన్నట్టు పెరుగు గావాలె, కాఫీ గావాలె" కాంతమ్మ పెద్దగా అన్నది.

"శాయమ్మను బర్రె నమ్మమంటె అది తిట్టుకుంట బోయింది బాపు." పెద్ద కొడుకు తల్లినిచూసినవ్వాలో, లేదో తేల్చుకోక చెప్పిండు.

"అంతేనా! శాయి బర్రె కావాలంటవ్! అంతేగదా!" రాంచంద్రం ఆవులిస్తూ.

"ఆ ముండకు ఎంత పొగరో! పేరుకు పెద్ద మనిషి పెండ్లాం. పేరు పెద్దది. బారు పిన్నది. తుః...." కాంతమ్మ కాంద్రకిచ్చి ఉమ్మేసింది.


"శాయిబర్రెకు కాళ్ళచ్చినయ్. ఈ ముండ ఊకునేటట్టులేదు" అనుకున్నడు రాంచంద్రం. అందుగురించిన ఆలోచనలు చేస్తూ ఆవులించిండు.

* * *

పాలు పితకడానికి దుడ్డెను విడుచుకొని సర్వ చేతబట్టుకొని శాయమ్మ బర్రె మట్టు దగ్గెరికొచ్చింది. ఇంకా చీకటి చీకటిగానే ఉన్నది. బర్రెమట్టు దగ్గెర బర్రె లేదు. బర్రె తలుగు మాత్రమే వున్నది.

"ఎర్రయ్యా! లేలేరా! బర్రె తెంపుకపోయింది లేలేరా!" శాయమ్మ గాబరగా మొత్తుకున్నది.

ఎర్రయ్య కళ్ళు నులుపుకుంటూ లేచి బర్రెకోసం వరుగుతీశాడు. పొద్దెక్కేదాకా చేలు, చెలుకలు, వాగులు వంతులు, పెరండ్లు గాలించాడు. బర్రె కనిపించలేదు. కాళ్ళీడ్చుకుంటూ ఇంటి కొచ్చేసరికి




ఇంటి ముందు పెద్ద గుంపు చేరిపోయింది. శాయమ్మ వెంట్రుక లిరబోసుకొని ఆడికీడి కురుక్కుంటూ- "మందినోట్లె మన్ను బడ నా బర్రె మీదనే కన్ను - గీ ఊళ్ళె బర్లులెవ్వా! గొడ్లు లెవ్వా! సచ్చినయా!" తిట్టసాగింది.

దుడ్డె పాలకోసం మట్టు దగ్గర గింజుకుంటూ తెగ అరుస్తోంది. పొట్లి వైకుంఠం ఆడికీడికి తిరుగుతూ పెద్దగా నోరు తెరిచి "నీ బర్రయితే కట్టేసుకోవాలె— లాపోతే కోత కిచ్చుకోవాలె, గిద్దెడుకు తిన్నది ఆనపతీగెలు" అంటున్నాడు. ఎర్రయ్యను చూడగానే అంతెత్తు ఎగిరి "ఓరి ముండ కొడుక కాళ్ళు బారజాపుకొని వండి మందారువాలు (మంది పంటలు) ముంచేటందుకు బర్రెను బెంచినావురా! లం.... కొడక" మీదిమీది కొచ్చిండు.

అసలే బర్రె దొరుకక తిరిగి తిరిగి వచ్చిన ఎర్రయ్యకు అట్ల వచ్చింది కోపం. దున్నపోతులాగా గసకొడుతూ వైకుంఠం మీదికురికి కింద వడేసి మీద కూర్చున్నాడు.

"నీ ఇంట్ల పీన్గెల్లగదరో! నీ కొడుగాల గదరో! సంపినావురో!" వైకుంఠంభార్య శోకాలు మొదలేసింది.

అక్కడచేరిన జనం కాసేపు చోద్యం చూసి సంబరపడ్డరు. వైకుంఠం మిడిగుడ్లేసిండు అప్పుడే వచ్చిన ఎలయ్య మందినితిట్టి ఎర్రయ్యను పక్కకు వడతోసిండు.

వైకుంఠం లేచి సర్పంచ్ ఇంటి కురికిండు.

* * *

మధ్యాహ్నం అయ్యేసరికి అంజనేయుని గుడిదగ్గర ఊరి పెద్దలంతాజమైపోయారు. పంచాయతి మొదలయ్యింది సర్పంచ్ రాంచంద్రం రావడమే ఆలిశ్యంగా వచ్చాడు. ఆ సమయంలో ఎర్రయ్యబర్రె బందిలదొడ్డిలో పాలుచేపి అరుస్తోంది.... దుడ్డెకోసం పెనుగులాడుతోంది. దానిదగ్గర కావలున్న మాలవాడు దాని అరుపులను, ఆరాటాన్ని పట్టించుకోకుండా బందెల దొడ్డి దగ్గర దుమ్ములోపడి నిదురపోతున్నాడు. శాయమ్మ ఇంటిదగ్గర గుడిసె దదరిల్లేటట్టు దుడ్డె అరుస్తోంది.

పంచాయితి పెద్దలకు పశువుల ఆరాటం పట్టేదికాదు. పంచాయితిలో కాసెపు రాజకీయాలు, కాసేపు వరామర్శలు, కాసేపు వూసుకోలు కబుర్లు.

ఆమాట, ఈ మాట అయిపోయిన తరువాత "వారీ! వైకుంతా...." రాంచంద్రం పిలిచిండు.

"అయ్య బాంచెన్...."

"ఎర్రోడా! వచ్చినావురా!" అన్నాడు రాంచంద్రం.

దుమ్ములో కూర్చున్న ఎర్రోడు "అయ్య బాంచెనన లేదు." శాయమ్మ కూడా వచ్చింది. ఆమెకూడా యేమనలేదు.

"దడావతులు (పంచాయతులో అడ్వాన్సుగా వాది ప్రతివాదులు పెట్టేసొమ్ము.) దెచ్చినార్రా?" కిష్టయ్య అనే మోతెవరి రైతు అడిగిండు.

"నీ బాంచెన్ పెయ్యంత గొట్టిన పెరుక్కు పెద్ద కొత్తలేదు." వైకుంఠం లేచి మొక్కిండు,

"గిదేందిరో సల్లకచ్చి ముంత దాసినట్టు - పంచాతుకచ్చి దడావతు లేదంటే ఎట్లరా!"

# తరం! తరం! నవతరం

తరం తరం నవతరం!
నవ మానవ జయయుగం!

అవని పైన సమభావం
వికసించిన తరుణ తరం
తరం తరం నవ తరం
నవ మానవ జయయుగం!

బ్రతుకు దారి మెలకువలో
కల లెరుగని వెలుగు తరం!
హృదయ సుమం మధువెరిగిన
భ్రమర గణం! ఉదయ తరం!
తరం తరం నవతరం!
నవ మానవ జయ యుగం!

ఫాల తలం గగన సమం
వెలుగు వీర విజయ తరం!
మత ఝంఝకు మతి పతనం
ఎరుగని దిశ కదలు తరం!
తరం తరం! నవతరం
నవ మానవ జయ యుగం!

—వాదిరాజు రంగారావు

---

"తమరొప్పుకోండ్లి బాంచెన్."

"సరే వైకుంఠని తరపున నేను జమానతు వత్తన్న." అన్నాడు కిష్టయ్య.

శాయమ్మ గున్నయ్యాను. షావుకారి రాజీరును బతిమిలాడింది.

"నాకాడ చిల్లిగవ్వ సుక్కలేదు. కొత్త పాతనందు. (పాతధాన్యం అయిపోయి కొత్తవంట చేతికొచ్చే సమయం) అంత బేరంల బెట్టిన" రాజీరు.

"మారే మిమ్ముల నమ్మవళంగాదు. అక్కెర దీరినంక జక్కని సెప్పుతో గొట్టాలంటరు" అన్నాడు కొండయ్య.

"నువ్వొప్పుకోరాదు రాంచంద్రం పాపం ముసల్ది గీమాలుతంది" కిష్టయ్య అన్నాడు.

రాంచంద్రం 'ఊ' అనలేదు. కాని అన్నట్టే అనుకున్నారంతా.

పంచాయతి ఎప్పటిలాగే తిట్లు. దీవెనలు. కథలు కాకరకాయలు. కోపతాపాలు ఏడుపులు. మొత్తుకోళ్లతోని ముగిసింది. ఎర్రయ్యాది తప్పని తేలింది. నలుగురు పెద్దలు అనప పెరడి చూసొచ్చారు.

తీర్పు వైకుంఠం అనప పెరడికి నష్ట వరిహారం వంద రూపాయలు. దడావతు డబ్బు అవ్వాయితిగా పెట్టే వంద రూపాయలు తప్పు దండుగ కింద చెల్లు....

అందులో 50 రూపాయలు పోలీసు పటేల్‌కు మిగతావి ఒక భాగం రాంచంద్రంకు- మిగతా 25 అందరికి పంచబడుతాయి. బర్రెను బందెల దొడ్డిలనుంచి విడిపించడానికి యాభై అందులో పంచాయతు పేర జమ చేసేదెంత ఎంతో ఎవరికి తెలియను.... ఎర్రయ్యకు మొత్తం 250 రూపాయలు ఖర్చు....

"నా యిల్లు ముంచిండ్లురో దేవుడా! దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నర్రో దేవుడా! నే నెవలకు సెప్పుకుందురో దేవుడా!" శాయమ్మ లబలబ మొత్తుకుంట దుమ్ము కెలుకుతూ. ఛాతీమీద చరుచుకుంటూ ఏడ్వసాగింది.

"ఓ శాయిముండ.... పెద్దమనుషుల దిత్తన్నవ్...., దండుగు బెరుగుతది జేగర్త" కిష్టయ్య అన్నాడు.

"లం....ను గుంజుకు గట్టరా నపాయోడ!" అన్నాడు రాంచంద్రం లేస్తూ

ఎర్రయ్యకు తిక్కతిక్కగా వున్నది.. ఏటూ చాతకాక ముసల్దాని వీపుల గుద్దిండు

"ఓరి నీకాడుగాల గగరో? నీకే దమ్ముంటె నన్నుగాదురా! నీ కడుపు మీన గొట్టినగాళ్ళే," ముసల్ది మొత్తుకున్నది.

పంచాయతు ముగిసింది. ఎర్రయ్య మేకమరకను నూరు రూపాయలకు అమ్మిండు. వంద యాభయికి రాంచంద్రంకు అప్పుకాయిదం రాసిచ్చిండు.

బందెల దొడ్లె నుంచి బర్రె విడుదలైంది.... ఎర్రయ్యకు ఒకటాడు చుట్టుకున్నది.

* * *

మధ్యాహ్నపు ఎండ చిటపట లాడిస్తోంది. బర్రె. దడ్డె వాగు మడుగులో పడి ఈదులాడుతున్నాయి. ఎర్రయ్య మోకాళ్ళమీద తలబెట్టుకొని ఇసుక వర్రమీద కూర్చున్నాడు. నెత్తిలోనుంచి చెమట కారుతున్నా. ఇసుక కాలుతున్నా అతనికా ధ్యాసేలేదు. మనసంతా కోళ్ళు తవ్విన పెంట లాగున్నది. మనుసు పెండ్లిమీదికి పోతోంది.

వాగొడ్డు కందిచేలో గడ్డికోసుకొని మోపుకట్టుకొని ఎంత ప్రయత్నించినా నెత్తిమీదికి యెతుకోలేక సుక్కమ్మ కంది చేను బయటకొచ్చి చుట్టూ చూసింది. దూరంగా ఎండలో ఎర్రయ్య కనిపించాడు.

"ఎర్రయ్యా ఓ ఎర్రయ్యా! గింత మోపెత్తుదువురా!" కేకేసింది.

ఎర్రయ్య సుక్కమ్మ దగ్గరికొచ్చిండు.

"ఎండల కూకున్నవ్- పెయ్యి తీపు నమా!" సుక్కమ్మ అడిగింది.

సుక్కమ్మను తేరిపార చూసేసరికి ఎర్రయ్యకు మేకం కమ్మింది. మోపెత్తిండు. చెయ్యి పట్టుకున్నడు. "వత్తవా!" అన్నడు అదేదో మామూలు సంగతన్నట్టు.

సుక్కమ్మ ఎర్రయ్య మండుతున్న కండ్లు చూసింది.

"ఓరి నీ మొకమతకా! అంత లావు మొగోనివైతే పెండ్లి జేసుకోరాదు" గయ్యిన లేచింది. ఎర్రయ్యకు అప్పుడు కాళ్ళు వనికినయ్. వెనక్కి తిరిగి చూడకుండా వాగుల కురికిండు.

"ఛత్రువ్వలెల్లె.... గిది తప్పేనోంట." అనుకున్నడు. సుక్కమ్మ అంగడి చేస్తదేమొనని భయపడ్డాడు. పంచాయితి తలుచుకునేసరికి ఒళ్ళంతా చెమటపట్టింది.

సుక్కమ్మ గడ్డి ఇంటిదగ్గర పడేసి శాయమ్మదగ్గరి కురికింది. శాయమ్మ చాతకాక మంచంలో పండుకున్నది.


"నీ కొడుకును మూసినావత్తా! నా సెయ్యి పట్టిండు." అన్నది....

శాయమ్మ గుండెల బండపడ్డది. "నీ బాంచెన్ కోడలా! గీమాటెక్కడనకు...." బతిమిలాడింది.

"ఎంతకాలముత్తా! అంతకు తగ్గ బొంతని ఏన్నన్న పెండ్లి చెయ్యరాదు." అని సలహాయిచ్చి సుక్కమ్మ వెళ్లిపోయింది.

శాయమ్మ అవ్వుబాధతోని ఎండి ఎర గవ్వయ్యింది. కూడు తినదు. తినక తప్పజేసి అప్పుదీర్చాలని ఆమె ఆరాటం.... ఆమెకు భర్త యాదికొచ్చిండు.... అతని పెనుగలాట. పంచాయతులు. దండుగులు. అప్పులు. పంటలు—వానలు. ఎండలు అన్నీ గుర్తు కొచ్చినయ్.... పదెకరాల భూమి సగం రాంచంద్రంకు. సగం రాజీరుకు అమ్మి ఆరాత్రి ఉరిబెట్టుక సావడం యాదికి రావద్దనుకున్నది.... రానేవచ్చింది కొడుకు ఎద్దిబాముల్డు. నింద్లెట్ల చెయ్యటం? ఏన్నన్న పాలేరుంచుతె కలో గంజో తాగి బతుకుతరు. తనకు ఊరు నూరమైకాడు దగ్గరైతంది.... ఇట్లా సాయంత్రందాకా శాయమ్మ ఆలోచిస్తూనే వున్నది.

దీపాలు ముట్టిచ్చిన వేళ శక్తినంతా కూడదీసుకొని శాయమ్మ రాంచంద్రం ఇంటికిబోయింది. శాయమ్మ వచ్చేసరికి కాంతమ్మ సిమెంటు గద్దెమీదనే ఇంకా




కొలువుదీరి కూర్చున్నది. కాయమ్మను కళ్ళ కింది నుంచి పరిశీలనగా చూసి "ఏందే కాయి గిట్ల తొవ్వ బడ్డది." అన్నది.

"ఏం లేదు బాంచెన్ - దొరున్నడా?" కాయమ్మ నిట్టూర్చింది.

"ఏందెచ్చినవే దొరకు...." కాయమ్మ బర్రె ఇంకా కాంతమ్మ మనసులో మెర మెర లాడుతూనే వున్నది.

కాయమ్మ చప్పుడు చెయ్యలేదు. రాంచంద్రం రాత్రికి వస్తాడని తెలుసు కొని మళ్ళీ గుడిసెకొచ్చింది. ఎర్రయ్య చీకటి పడ్డ తర్వాత బెదురు బెదురుగా గుడిసెలో కొచ్చిండు. కాయమ్మ కొడుకును దీసుకొని రాంచంద్రం దగరికి పోయింది. రాంచంద్రం కుర్చీలో కూర్చున్నాడు.

"మంచినా తేల్చినా ఊరోల్లందరికీ తమరే దిక్కు బాంచెన్. మా ఎర్రోడు ఎడ్డోడు బాంచెన్. గీనికి ఏదన్న దారి సూపుండ్రి దొరా!" కాయమ్మ రాంచంద్రం కాళ్ళు మొక్కింది.

"నిరుడు (కిందటేడు) యిచ్చిన పైకమే అడ్డి బెరుగుతంది. ఏం జెయ్యమంటవే?"

"తమరి కొలువుల బెట్టుకోండ్లి."

"కొలువా? యేల్లగా నేల్ల గోపాల్లం బాడి వట్టు గిప్పుడెట్ల కుదురుతది? ఉగాది నాడంటె ఏదో సెయ్యచ్చు. అయినా బర్లెంట దిర్గినోడు నాగలిదుంతడా? నాకైతె నమ్మకం లేదు"

"బాంచెన్ గట్లనకుండ్లి, కుంటోడా? గుడ్డోడా?"

రాంచంద్రం మాట్లాడలేదు.

"నాకా ఒంట్లె జిగి (శక్తి) సచ్చింది. గీల్లయ్య బతికుంటే ఎట్లుండునో! నడడి విల చుమ్మలిడిసి తనదారి తను సూసుకున్నడు మారాజు - నోరోటి అనుకుంటే నొసలేటి రల్సింది. బాంచెన్ గీన్ని మీ సేతుల బెడ్తన్న. పిడికెడిత్తులు తలువాలు (తలంబ్రాలు) ఏసి వాన్నో ఇంటోన్ని జెయ్యండ్లి."

"జారా ఎర్రోడా! బర్లగాత్తావుర! అసుమనికి కండ్లు గన్పడ్తలేవట."

కాయమ్మకు నోట మాట రాలేదు. బర్ల కాయటం సుసులోదో ముడిగో దొచేస్తడు. బర్లాయి(బర్ల వేడి) గొట్టిందని బర్ల గాసెనోనికి పిల్ల నెవరిత్తరు

"ఉగాది దాకనే.... అయింక నాగలిక బెట్టుకుంట-" అన్నాడు.

నాలుగు కుంచాల జీతం. గొంగడి చెప్పులు. రెండు బస్తాల ధాన్యం సంవత్స రాంతంలో పెట్టుబడికి ఎర్రయ్య రాంచంద్రం దగ్గర పాలేరుగా కుదిరాడు.

ఇంకో రాయితీ యేమంటే ఎర్రయ్య తన బర్రెనుకూడా కాసుకోవచ్చు.

రెండు ఉగాదులొచ్చి పోయినయ్.... ఎర్రయ్యకు పెళ్ళి కాలేదు. బర్లనుంచి నాగలికి మారలేదు.... రాంచంద్రం మాత్రం పిల్లను జూత్తన్నరా! పిల్ల దొరికినంక నాగలి కుంచుకుంట" అంటూనే వున్నాడు.

* * *

నెగడు చిటపొట మండుతోంది.... నెగడుముందు పాలేర్లంతా కాళ్ళు బారజాపి కూర్చున్నారు .... ఎర్రయ్యకూడా అందులో వున్నాడు. ఎర్రయ్య పండు బిగబట్టి కాళ్ళు గోక్కున్నాడు. కాళ్ళు తెల్లగా అసహ్యంగా చారికలు బడ్డాయి.. చిమ్మెట్లు వుండి వుండి పలుకుతున్నాయి. నెగడుకు కొద్ది దూరంలో గొడ్డు బర్రె లొటలొట చెవులుగొడుతోంది.

"దాన్నెందుకు ఈతల గట్టేసినవ్ రా! ఎంకడు పొగకు కళ్ళు మండుతుంటగా అన్నాడు.

"దానికగ్గిదల్ల కోతకియ్యాలె- నాత్రి తలుగు దెంపుకొని పొతిన్నల్ల బొడుత్త." ఎర్రయ్య.

"వారీ ఎర్రయ్య పెండ్లె మాయెర పెండ్లి" పొట్టోడు కిసకిస నవ్విండు.

"ఆని మొకానికి పెండ్లా! ఇంకెక్కడి పెండ్లి ముసలితనానికి దసిలి (సత్తు) రయికె అన్నట్టు, బర్లాయి గొట్టింది. బొత్తుబ్బుతన్నది ఆనికెవడిత్తడు పిల్లను. పాలికెక్కిందుకు (పాడె ఎక్కేందుకు) ఆడు తయారైతంటె" ఎంకడు బరువుగా. బాధగా అన్నాడు

"నీయక్క సూతీండ్లి రామసక్కదనాల పిల్లను జేసుకుంట" ఎర్రయ్య.

"అసుమడు గిట్లనే అన్నడు ఎనకట" పొట్టోడు.

పొట్టోని మాటెవడు పట్టించుకోకుండ నవ్విండ్లు.

నడిరూము రాత్రిదాకా ఎంకడు ఏదో కొస మొదలులేని కథ చెప్పిండు.

ఎర్రయ్య ఆవులించి బర్ల కొట్టంల కొచ్చి పండుకున్నాడు... పాలేర్లంతా లేచిపోయి ఎవరి జాగాల్లో వాళ్లు ముసుగులు పడుకున్నారు. పొట్టోడు కాసేపు రావిడి. సోసిలి ఏదో పాట పాడిండు —

దోమలు యమురొద చేస్తున్నాయి రొద చేయుడమే కాదు- ఎక్కడికక్కడ పీకి పెడుతున్నాయి. ఎర్రయ్యకు నిద్రపట్టలేదు. ఎంతాలోచించినా పెండ్లయ్యే మార్గం కనిపించలేదు.... అట్లా ఆలోచిస్తూ కన్ను మూసిండు ఎప్పుడో కున్నుంటుకున్నది.. నిదురలోతనకు పెళ్ళయినట్లు కలగన్నాడు. పెళ్ళాం తనపక్కనే పడుకున్నది.... "నువ్వటు జరుగు" ఎర్రయ్య కలువరించి కాలుదీసి కొంచెం దూరమేసిండు. బర్రె కాలు తొక్కింది. ఎర్రయ్య దిగ్గున లేచి కూర్చున్నాడు. కాలునొప్పి. కడుపుబ్బి కొచ్చింది. కొట్టంబయట వెన్నెల పిండార బోసినట్లుగా వున్నది ఎర్రయ్య లేచి కొట్టం బయటకొచ్చిండు.

పడారి గొంతసొంత చప్పుడయ్యింది. అటు చూసిండు. రెండు పీడలు - కటిఆదరాబాదరగా సవరించుకున్నాయి.... పెదలెవరియో ఎర్రయ్య గుర్తుపట్టిండు. కాసేపు గుండె కొట్టుకోలేదు.

"పెద్దయవ్వ పాపమని సూసి సేసు తిననురాన్నయిపోతి ఎట్ల! ఇప్పుడెట్ల!"

తారల ఫొటోలు

శ్రీదేవి.., జయసుధ.., జయప్రద.., జయమాలిని, సుజాత.., మాధవి.., ప్రభ.., కవిత.., ఏయన్నార్, ఎన్టీఆర్.., శోభన్‌బాబు.., కృష్ణ.., కృష్ణంరాజు, మోహన్‌బాబు.., కమలహాసన్.., చిరంజీవి..!
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....! ఫొటోలతో పాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.కె.మూర్తి.
దాసరివారి వీధి * విజయవాడ-2.

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A. J.) SONEPAT-131001.

మీరు నిరుద్యోగులా!

మా ఎంప్లాయ్‌మెంటు సొసైటీలో మీ పేరు రిజిష్టర్ చేసుకోండి. మీ ప్రాంతంలోనే ప్రవేట్ కంపెనీలో మా ద్వారా మీకుతగిన ఉద్యోగం పొందండి రు 2/- MO చేసి అప్లికేషన్ ఫారము వివరము పొందండి.

I. T. E, Society,
MADRAS-26

తెలుగు తెరకు
మరో తెలుగు
హీరో "సుమన్"
పరిచయం!

హిమబిందు

దర్శకుడు-నిర్మాతలు:
U.C. గోవర్ష్
సంగీతం:
ఇళయరాజా

ఆంధ్రా: విజేత పిక్చర్స్

అనుకొని చూడనట్లుగానే ఇంకో దిక్కు తిరిగి సరాంచి గొడ్డు బర్రె మట్టు దగ్గర మూత్రానికి కూర్చున్నాడు.

ఎర్రయ్య మూత్రం పోస్తూనే వున్నాడు. హఠాత్తుగా ఎర్రయ్య వీపుమీద చెప్పుదెబ్బ. టార్చిలైటు వెలుతురు పడ్డాయి. ఎర్రయ్య వెల్లకిలా పడిపోయిండు.

"వావ్వో సత్తినే" మొత్తుకున్నాడు.

"లంజకొడుకా! పసురపులం.... కొడుకా! నీయవ్వన్ ........ .... ...." రాంచంద్రం ఆగకుండా కొడుతూనే ఉన్నాడు. ఈ గడబిడకు మిగతా పాలేర్లు లేచి పరుగెత్తుకొచ్చారు.

"నేను సూసెపటికి సరిపోయింది. అరే! ఎంకా ఈన్ని కట్టేయిండ్లి ఎన్నేండ్లబట్టి సాగుతన్నదో- బంగారమసొంటి నా బర్రె పెయ్య గందుకనే గొడ్డు బోయింది. (గొడ్డాలయ్యింది)" రాంచంద్రం చెప్పుకిందబడేశాడు.

పాలేర్లు ఎర్రయ్య వాలకంచూసి ఎర్రయ్యను కట్టేశారు....

* * *

సూర్యోదయం కాకముందే- వెలుగురేక లెల్లక ముందే· చింతలమీది పక్షులు రెక్కలిప్పక ముందే- పశువుల తలుగులు విప్పకముందే ఆంజనేయుని గుడి దగ్గర ఊరి జనం కుప్పకూడి తలోమాట అనసాగారు. ఎర్రయ్యను హనుమంతుని కెదురుగా గుంజకు కట్టేశారు.

శాయమ్మ గుండెలు బాదుకుంటూ పరుగెత్తుకొచ్చింది. "కొడుకో కొడుకా! ఏం కాలమచ్చిందిరా కొడుకా! బట్టగాల్చి మీదేసే పాపిట్టికాలమచ్చిందిరా కొడుకా" శాయమ్మ ఏడుస్తోంది.

ఎర్రయ్య తల వాల్చుకొని కూర్చున్నాడు. దండ చేతులకు కట్టిన జనుప పగ్గాల నొప్పికన్నా మనసులెక్కడో పెద్ద నొప్పిగున్నది.

రాంచంద్రం, కిష్టయ్య. షావుకారి రాజీరు. గున్నయ్య రావాల్సిన వాళ్ళంతా వచ్చారు.

ఈసారి వేరే మాటలు లేవు రాజకీయాలులేవు- పరాచుర్కాలు లేవు. పలకరింపులు లేవు- ముఖ్యంగా దడావతులు కూడా లేకుండా ఊరు చరిత్రలో మొదటిసారిగా పంచాయతి మొదలయ్యింది.

రాంచంద్రం అసహ్యంగా ముఖం పెట్టి అది చాలదన్నట్లు కాండ్రకిచ్చి ఉమ్మేసి "గిటువంటి పంచాతులు జరుతయని నాకలల సుత అనుకోలేదు. పాపం బెరిగిపోతున్నది. గందుకనే కరువులత్తన్నయి. మనుషులు పసురాలయిపోయిండ్లు. గిడనేగి అంజనేయులవారి ముంగల్నే నేను లంజ పంచాతులు. ముండపంచాతులు. దొంగ పంచాతులు, లంగ పంచాతులు నా ఎంటికలన్ని దెంపిన కని గిసొంటి బహుపాతకపు పంచాతు నేను సూడలేదు" చిన్నగా పొడిదగ్గు దగ్గి జనం దిక్కు చూశాడు.

జనం మాటలు లేని కొయ్యబొమ్మల్లాగా నిలుచున్నారు.

"పెండ్లిలున్నయి. పెటాకులున్నయి. సీ....సీ...." మళ్ళీ వుమ్మేసి గొంతు మార్చి "రాత్రి నిదురబట్టక దొడ్డికాడికి బోయిన గీ ఎర్ర లం....కొడుకు" పండ్లు పటపట గొరికి ఎర్రయ్యను తన్నిండు.

శాయమ్మ అడ్డమురికొచ్చింది.

"లే ముండా! లే...." రాంచంద్రం ముసలిదాన్ని పక్కకు తోసిండు.

"నీ అంశం నిర్వంశంగాను రో దొరోడా!" శాయమ్మ నోరు మూసి యెవరో పక్కకు తీసుకపోయారు.

"నా బర్రె పెయ్యతోని ఎర్రడు కలువంగ (సంభోగం చేయంగా) జూసిన" రాంచంద్రం మాట పూర్తి చేయకముందే అమ్మలక్కలంతా ముక్కులమీద వేల్లేసుకొని 'దిక్కుమల్లె ముండా కొడుక్కు గిదేం బుద్ధి! అవ్వ...." నోళ్ళు నొక్కుకున్నారు.

రాంచంద్రంకు ఆయాసమొచ్చింది. కుర్చీలో కూలబడ్డాడు.

తలోమాట, తలో తిట్టు- ఎర్రయ్య తలెత్తనేలేదు. నోరిప్పనేలేదు. చెవులమీది కంటా పెరిగిన జుట్టు. అప్పుడప్పుడే అసహ్యంగా పెరుగుతున్న బొత్త. సన్నబడుతున్న చారికలు బడ్డకాళ్ళు. కమిలిపోయిన ముఖంలో కాంతి విహీనమైన కళ్ళు. ఎర్రయ్య పశువులాగే అసహ్యంగా ఉన్నాడు. జనానికి ఆ రూపంకన్నా అతను చేసినాడని చెప్పబడుతున్న పని మరింత అసహ్యంగా అనిపించి అందరు ఉమ్మేశారు. "పసురం" అన్నారు....

అప్పుడు కిష్టయ్య కలుగజేసుకొని "సరే! ఎర్రోడు చేసింది మనిషి చేసే పనిగాదు. పసురం జేసేపని- అందునా దున్నపోతు జేసేపని-' అని చమత్కరించి "ఇది ఎన్నేండ్లబట్టి నడుత్తందో!" అన్నాడు.

అప్పుడు రాంచంద్రం కలుగజేసుకొని "రామసక్కదనాల నా బర్రె పెయ్య గొడ్డుబోయింది. రెండేండ్లాయె ఈనుడు లేదు కట్టుడు లేదు. గీ లం.... కొడుకు జెయ్యబటే గొడ్డుబోయింది" అని మళ్ళా లేచి నిలబడి "గ బర్రె పెయ్య మరింక నాకద్దు" అన్నాడు.

కిష్టయ్య సంగతి గ్రహించి "ఏమ్రా పెద్దలు విన్నరుగదా! బంగారమసొంటి బర్రె పెయ్య గొడ్డుబోయింది సేసిండు కూకున్నడు ఎర్రడు. దీనికేం జేయాల్నో మీరే చెప్పుండి" అన్నాడు

మందిలో నుంచి ఏ మాట రాలేదు. నిజమా! కాదా? అనే గొణుగుడు ముందుకు రాలేదు.

రాంచంద్రం శంకరయ్య అనబడే రైతుకు కన్ను గీటిండు. శంకరయ్య మందిలోనుంచే "యేమున్నది. ఎర్రని బర్రెను సర్పంచ్ దీసుకొని గొడ్డుబర్రెను ఎర్రయ్య కిచ్చుడే" అన్నాడు.

శాయమ్మ ఘొల్లుమన్నది. "మీ మొల్ దారాలు దెంప. మీ అందరి సుతి ఒక్కటే నా బర్రెను యెత్తుకపోదామని ఎత్తు లేసిండ్లు...." మొత్తుకున్నది. జుట్టుపీక్కున్నది.... ఆ రాత్రంతా.

ఆ రాత్రి కాంతమ్మ రాంచంద్రం పక్కలో కన్నార నిదురబోయింది.

*　　*　　*

అయిదేండ్లు గడిచిపోయినయ్. శాయమ్మ వచ్చిపోయి నాలుగేండ్లయ్యింది గుడిసె కూలిపోయింది. ఎర్రయ్య గడ్డం మీసం బెంచేసి "దునియంత పసురాలె బంచత్...." తనండ్ల తానే గొనుక్కుంటూ తిరుగుతాడు. కాంతమ్మ పెట్టిన చలిదో బులిదో తింటాడు. రాంచంద్రం బర్ల కాస్తుంటాడు. ఎర్రయ్య బర్రె సచ్చింది. దుడ్డె బర్రె అయ్యింది. ఇప్పుడు రాంచంద్రంకు ఇరవై బర్లున్నాయి.

కాంతమ్మ ముసలిదైనా పడుచుమాటలే మాట్లాడుతుంది. రాంచంద్రం రానూ రానూ పడుచువాడవుతున్నాడు.

ఎర్రయ్య పేరు ఊరోల్లంత మరిచిపోయారు. ఇప్పుడు ఎర్రయ్య పేర్లు బొత్తోడు. పసురం. కామిండ్లోడు. ఎర్రయ్య కిప్పుడు నలభై ఏండ్లు

గత ఏడాదినుంచే ఊళ్ళో కలకలం రేగింది. పాటలుపాడి సంఘమన్నరు. కూలు బెరుగాలన్నరు. పనులు బందు బెట్టిండ్లు- వీటన్నిటికన్నా ముఖ్యంగా 'పంచాయితి' ఊరి పెద్దల చేతుల్లో నుంచి జనం గుంజుకున్నారు.

అట్లాంటి ఓ సాయంత్రం పూట – ఊరు ఊరంత ఉరుకులు పరుగులు మీదున్నరు. ఎవరినోట విన్నా పంచాయతనే మాటే- పంచాయితి చేసేది సంఘం- విచారణ రాంచంద్రం మీద- స్థలం ఊరవతల గుట్టబోరు పక్క విప్పచెట్టు కింద - జనం తొక్కులాడుతున్నారు. ఇంకా బారెడు పొద్దే వున్నది. లాల్చీమాసి, గడ్డం పెరిగి రాంచంద్రం వచ్చాడు.

జనంలో గుసగుసలు- అగో అచ్చిండచ్చిండు- మందిని ముంచెటోడచ్చిండు" కుమ్మరి అయిలుగాడు పంచాయితి పెద్ద. "ఒకలొకరు చెప్పుండ్లి" అన్నాడు పంచాయతు పెద్ద.

"ఇగో నేను, నా పెండ్లాం కొట్లాట బెట్టుకుంటె 50 రూపాలు దండుగేసిండు" ఓ బక్కపలుచటోడు.

"నా నోరు మంచిదిగాదు నిచ్చమే. మాట మాటకు పది రూపాల దండుగేసి బోళ్ళు బొక్క అమ్మిచ్చిండు."

"నాకు మా రుక్కి మంచాల బడ్డప్పుడు ఇన్నూరపిచ్చి అయిదేండ్లకు రొండెకురాల నేను గుంజుకున్నడు."

ఇట్లా యెందరో ఎన్నో చెప్పుకొచ్చారు. అన్నీ లెక్కలు రాస్తున్నాడో తెల్ల బట్టల యువకుడు.

"ఇంకేమన్న వున్నయా?" కుమ్మరోడు.

రాంచంద్రం ముఖం వాల్చేసిండు- అచ్చం అయిదేండ్ల నాడు ఎర్రయ్యలాగే.

ఎర్రయ్య గదువ కింద గుతుప కర్ర బెట్టుకొని చాలా సేపటి నుంచి చూస్తున్నవాడల్లా పూనకం వచ్చిన వానిలాగా మందిని జపుపుకుంటూ వచ్చి రాంచంద్రం ఎదురుగా నిలబడి "ఓ సర్పంజీ! నేను మనిషినా? పసురాన్నా? నాకు సీము నెత్తురున్నదా లేదా?" అడిగాడు.

"నువ్వుగాదు ఆడే పసురం.... ఆడే- ఆడే...." అన్నారెవరో గుంపులో నుంచి.

"అట్లయితె మరి నాకు పెండ్లెందుకు గాలే?" మందికేసి తిరిగి ఎర్రయ్య.

"సంఘం జేత్తదిలేరా!" అన్నరెవరో, అందరు నవ్విండ్లు.

"త్రువ్వలెల్ల నవుతాండ్లు- నేను పసురాన్నే అనా? దెహె! మీరంత పసురాలు రారే! ఇగో గీ సర్పంజీ అందరు పసురాలే బంచత్."

"గయ్యేం మాటలు లే....లే...." కుమ్మరోడు.

"ఎందుకు లేత్త నేను పసురాన్నా. మనిషినా?"

"నువ్వేడ దొర్కినవురా? అడ్డల బుడ్డోలె" కొందరు.

"ఇగో బొత్తోడా! అందరు సర్పంజి తీసుకున్న దండుగులు చెప్పుతండ్లు నీకేమన్న ఉంటే చెప్పు" కుమ్మరోడు.

"గట్లను ఏమున్ననా? అంతా బోయింది ఆఖరుకు నన్ను పసురం జేసిండు ఇనుండ్లి. మా అవ్వ శాయవ్వ మతి కున్నదా? గది బతికుండంగ మాకు పొద్దు మూడు సోల్లు. మా పుతవ్వేడు పాలిచ్చె బర్రుండే. గీ సర్పంచి పెండ్లాం కాంతమ్మ కన్నుబడ్డది. గదంతెందుకు నేను గీనికి పాలేరున్న పెండ్లి జేత్తదని—ఈడు నన్ను బర్లకు బెట్టిండు. బర్ల గాయంగ ఓనాడు అద్దుమరాత్రి) ఉచ్చకు లేసిన.-

"అల్లుకుబోతె పిల్లెదురైనట్లు వుచ్చేందిరా" కమ్మరాయినె నెత్తిగొక్కున్నడు.

రాంచంద్రంకు గుండె ఝల్లుమన్నది. రాంచంద్రం ముఖం చూసి ఎర్రయ్య చిత్రంగా నవ్విండు. నవ్వి "ఏమున్నది రెండు నీడలు గన్పిచ్చినయ్ అందట్ల ఓటి ఆడిది రెండోది గీ సర్పంజిగాడు."

"రాండో నీడెవలురా?" ఎవడో అరిచిండు.

"ధుత్తెరి నేను పసురాన్నా! ఏ నీడయినా కడుపుకు జాలని మన అక్కో సెల్లో గది సరె పాతకపు పని సూడనె సూత్తినని అటుదిరిగి గొడ్డుబర్రె దగ్గర ఉచ్చకు గూకున్న ఏమెరుగనటు- గీడు సెపొచ్చేడ బీకి ఇయ్యారమయ్యార దంచి ఈని బర్రెతోని నేను బోతన్ననట. అదిగందుకనే గొడ్డుబోయిందనిజెప్పినా బంగారమసుంటి బర్రెను గుంజుకున్నడు. నన్నో పసురాన్ని జేసిండు. మా అవ్వ సచ్చింది." ఎర్రయ్య గొంతు వణికింది.

జనంలో కలకలం. "తన్నుండ్లి— తన్నుడ్లె హె!"

"నాలెముచ్చు బాడ్ కావ్." మరి కొందరు.

"నిచ్చమే నిచ్చమే-గాడనే మున్న." అన్నడు ఒక రైతు.

"బొత్తోనిది బర్రెదుడ్డె రాయిండ్లి" అన్నడు పంచాయతు పెద్ద.

ఎర్రయ్య "పసురాలు బంచత్— పసురాలు బంచత్" గొణుక్కుంటూ మందిలో కలిసిపోయాడు.

"ఒరే ఎర్రన్నా! బయపడకు- దొరలు మనల పసురాలజేత్తె సంఘం మల్ల మనుషుల జేత్తంది. నీ బర్రె దుడ్డె నీకు గొని పెత్తరు...." అన్నాడు తోటి పాలేరు పొట్టోడు.

(1979లో కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి తాలూకాలో రైతుకూలీ సంఘం పరిష్కరించిన ఒక కేసు ఆధారంగా)

